క్లుప్తంగా

విద్యుత్ స్తంభం ఏర్పాటు



నెహ్రూసెంటర్: జిల్లా కేంద్రంలోని వెంకటేశ్వర బజారులో విద్యుత్ స్తంభం ప్రమాదకరంగా ఉండడంతో ఈనెల 4వ తేదీన 'పొంచి ఉన్న ప్రమాదం' అనే శీర్షికన 'సాక్షి' దినపత్రికలో కథనం ప్రచురితమైంది. స్పందించిన విద్యుత్‌శాఖ అధికారులు మంగళవారం నూతన స్తంభాన్ని ఏర్పాటు చేశారు. దీంతో కాలనీ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ విద్యుత్ శాఖ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

సాక్షి ఎఫెక్ట్..

మైనింగ్ అధికారులపై చర్య తీసుకోవాలి

మహబూబాబాద్: నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్న గ్రానైట్ క్వారీల యాజమానులకు, మట్టి మాఫియాకు సహకరిస్తున్న మైనింగ్ అధికారులపై చర్య తీసుకోవాలని టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్షుడు మట్టూరి నాగేశ్వర్‌రావు డిమాండ్ చేశాడు. తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ సమాఖ్య జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు.

వీల్‌చైర్ అందజేత

నెల్లికుదురు: మండలంలోని నర్సింహులపేట గ్రామానికి చెందిన వనగండ్ల గుట్ట స్వామి విజయ దంపతులు దివ్యాంగులు. కురవి చెందిన గంగర బోయిన రఘు అమెరికాలో ఉంటున్న తన ఫాలోవర్ ప్రశాంతితో మాట్లాడి దంపతులకు మంగళవారం వీల్‌చైర్ అందజేశాడు.

రాష్ట్రస్థాయి క్రీడలకు ఎంపిక



కేసముద్రం: సంగారెడ్డి జిల్లాలో జరగనున్న ఎస్‌జీఎఫ్‌ఐ రాష్ట్రస్థాయి హాకీ క్రీడలకు(అండర్-17) కేసముద్రంస్టేషన్ జెడ్పీహైస్కూల్‌కి చెందిన బానోతు విష్ణు, బానోతు చరణ్, బాదావతు సాయిమణి ఎంపికైనట్లు పీడీ కొమ్ము రాజేందర్ తెలిపారు. మంగళవారం హెచ్‌ఎం బి.రాజు, ఉపాధ్యాయ బృందం అభినందించారు.

బాస్కెట్‌బాల్ పోటీలు ప్రారంభం



గార్ల: క్రీడలతో శారీరక మానసికోల్లాసం కలుగుతుందని సీఐ రవికుమార్ అన్నారు. మంగళవారం గార్లలో ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాద్ బాస్కెట్‌బాల్ జిల్లాలస్థాయి పోటీలను ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో ఎస్సై జీనత్‌కుమార్, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు లక్ష్మణ్‌నాయక్, శ్రీనివాసరావు, కృష్ణగౌడ్, రామన్న పాల్గొన్నారు.

విరాళం

దోర్నకల్: మండలంలోని పెరుమాళ్లసంకీస జెడ్పీహెచ్‌ఎస్ అభివృద్ధి కోసం సాయి మినరల్ వాటర్ సంస్థకు చెందిన కాశీనాథ్, సుధారాణి దంపతులు రూ.25వేలు హెచ్‌ఎం బి.రామ్మూర్తికి అందించారు. కార్యక్రమంలో రామిరెడ్డి, ఉపాధ్యాయులు కరుణశ్రీ, వెంకటేశ్వర్లు, వెంకట్రామయ్య, పాల్గొన్నారు.

కార్యదర్శిగా రావుల రాజు ఎన్నిక



నెహ్రూసెంటర్: జిల్లా కేంద్రానికి చెందిన రావుల రాజు సీపీఎం మహబూబాబాద్ టౌన్-1 కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. పార్టీ కార్యాలయంలో జరిగిన మహాసభలో నూతన కమిటీని ఎన్నుకున్నారు.

రాష్ట్రస్థాయి క్రికెట్‌కు ఎంపిక



మహబూబాబాద్ అర్బన్: రాష్ట్రస్థాయి క్రికెట్‌కు నాకౌట్ కం లీగ్ పోటీలకు మానుకోట జిల్లా నుంచి ప్రణయ్, రఫీక్, శశిధర్ ఎంపికయ్యారని జిల్లా క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శి బి.అజయ్‌సారథిరెడ్డి మంగళవారం తెలిపారు.

సభ్యత్వ నమోదు

మహబూబాబాద్ రూరల్: ఇంటింటి సర్వే తో పాఠశాలల పనివేళలకు ఇబ్బంది కలగకుండా ప్రత్యామ్నాయ మార్గాలు అన్వేషించాలని డీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు నెల్లుట్ల భాస్కర్ డిమాండ్ చేశారు. మండలంలోని పాఠశాలలో మంగళవారం సభ్యత్వ నమోదు నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి భీముడు, దేవేందర్, రాజు, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

నిరుపయోగంగా డంపింగ్ యార్డులు

- గ్రామాల్లో స్వచ్ఛత దిశగా గత ప్రభుత్వం శ్రీకారం
- వినియోగంలోకి తీసుకురావాలని కోరుతున్న ప్రజలు

గూడూరు: గ్రామాల్లో స్వచ్ఛత దిశగా పనిచేస్తున్న ప్రభుత్వ లక్ష్యం నెరవేరడం లేదు. వ్యర్థాలతో ఎరువులను తయారు చేసేందుకు ఏర్పాటు చేసిన డంపింగ్ యార్డులు నిరుపయోగంగా మారాయి. పల్లెల్లో ఇంటి నుంచి సేకరించిన చెత్తను కొన్ని చోట్ల కాల్చివేస్తూ, మరికొన్ని గ్రామాల్లో దూరంగా పడవేస్తూ పర్యావరణానికి ముప్పు వాటిల్లే విధంగా చేస్తున్నారే తప్ప, డంపింగ్ యార్డుల్లో నిర్మించిన షెడ్డుల్లో ఎరువులు తయారు చేసే దిశగా అధికారులు చర్యలు తీసుకోవడంలేదు. గత ప్రభుత్వం పల్లెప్రగతిలో భాగంగా గ్రామ పంచాయతీలకు డంపింగ్ యార్డులను నిర్మించి, గ్రామాల్లో ప్రతి ఇంటికీ వెళ్లి తడి, పొడి చెత్తను సేకరించి, తడి, పొడి చెత్తను వేర్వేరుగా చేయాలని గ్రామస్థాయి అధికారులకు అవగాహన కల్పించారు. వేరు చేసిన చెత్తను డంపింగ్ యార్డులో 45రోజుల్లో వర్మీకంపోస్టు తయారు చేసి, గ్రామంలోని నర్సరీలో పెంచుతున్న మొక్కలకు బలంగా వేయాలి. మిగిలిన వర్మీకంపోస్టును విక్రయించి వచ్చినటువంటి ఆదాయాన్ని గ్రామపంచాయతీ అభివృద్ధి పనులకు ఉపయోగించుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. మండలంలోని 39 జీపీలలో డంపింగ్ యార్డులతో పాటు సెగ్రిగేషన్ షెడ్డులను నిర్మించారు. కానీ కొన్ని మేజర్ జీపీలలో మాత్రమే వర్మీకంపోస్టు తయారు చేస్తుండగా, మరికొన్ని చోట్ల చేపట్టిన పనులు మర్చిపోయారు. మిగతా జీపీలలో సేకరించిన చెత్తను డంపింగ్ యార్డుల్లో కాకుండా దూరంగా పడవేస్తుండగా, మరికొన్ని చోట్ల కాల్చివేస్తున్నారు. ఇప్పటికైనా లక్షలు వెచ్చించి నిర్మించిన షెడ్లలో తడి, పొడి చెత్తను వేరు చేసి, వర్మీకం పోస్టును తయారు చేసేలా చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.



వృథాగా ఉన్న మచ్చర్ల జీపీలోని డంపింగ్ యార్డు

వినియోగంలోకి తెస్తాం..

మండలంలోని జీపీల్లో నిర్మించిన డంపింగ్ యార్డులన్నీ ఉపయోగంలోకి వచ్చేలా చర్యలు చేపడతాం. చెత్త సేకరణ జరుగుతుంది. కానీ నిధులు లేక, ఇతర పనులతో కొన్ని జీపీల్లో కంపోస్టు తయారు చేయడం నిర్లక్ష్యం అవుతుంది. వర్మీ కంపోస్టు తయారు చేసేలా గ్రామస్థాయి అధికారులకు ఆదేశాలు జారీ చేశాం.

- సత్యనారాయణ, ఎంపీడీ

రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

కేసముద్రం: రైతుల సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పాటుపడుతుందని కేసముద్రం వ్యవసాయ మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్‌లో మరిపెడ మండలం తాళ్లపూసల్, చిన్నగూడూరు మండలం గుండంరాజుపల్లి గ్రామాల ఐకేపీ వద్ద కొనుగోలు కేంద్రాలకుగాను అవసరమైన ప్యాడీ క్లీనర్‌లు, ఎలక్ట్రానిక్ కాంటాలు, టార్పాలిన్‌లు, తేమ కొలిచే యంత్రాలను మార్కెట్ చైర్మన్ మంగళవారం నిర్వాహకులకు అందజేశారు. కార్యక్రమంలో డీఎంఓ వెంకట్‌రెడ్డి, ప్రత్యేక శ్రేణి కార్యదర్శి అమరలింగేశ్వర్‌రావు, మార్కెట్ డైరెక్టర్ వోలం రమేష్, కొట్టం రాము, పీసీసీ సభ్యుడు గుగులోతు దస్రూనాయక్, రైతు సంఘం నాయకులు బొబ్బాల యాకుబ్‌రెడ్డి, సతీష్ పాల్గొన్నారు.



కాంటాలు అందజేస్తున్న చైర్మన్ సంజీవరెడ్డి

'దేశాన్ని తాకట్టు పెడుతున్న మోదీ'



మాట్లాడుతున్న సాదుల శ్రీనివాస్

నెహ్రూసెంటర్: కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం దేశాన్ని కార్పొరేట్ శక్తులకు తాకట్టుపెడుతుందని సీపీఎం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ అన్నారు. సీపీఎం పార్టీ మహబూబాబాద్ ఒకటవ ఏరియా కమిటీ మహాసభ శాగంటి భాగ్యమ్మ అధ్యక్షతన మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశంలో నిరుద్యోగం, పేదరికం, ధరల భారంతో పేదలు, సామాన్య ప్రజలు ఇబ్బందులు పడుతున్న పాలకులు పట్టించుకున్న పాపన పోలేదని విమర్శించారు. రానున్న రోజుల్లో మరిన్ని పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. ఈ మహాసభలో సీపీఎం మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ సూర్నపు సోమయ్య, పట్టణ కార్యదర్శి బానోత్ సీతారాంనాయక్, యాకయ్య, హేమానాయక్, వెంకన్న, శ్రీనివాస్, నాగన్న పాల్గొన్నారు.

హామీల అమలులో ప్రభుత్వం విఫలం

గార్ల: ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన ఆరుగ్యారంటీ పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయడంలో ఘోరంగా వైఫల్యం చెందిందని సీపీఐ రాష్ట్ర సమితి సభ్యుడు కట్టెబోయిన శ్రీనివాసరావు ఆరోపించారు. మంగళవారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడారు. రైతులకు రుణమాఫీ, రైతుభరోసా నేటికీ అమలు చేయక పోవడంతో రైతులు ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకత వ్యక్తం చేస్తున్నారని పేర్కొన్నారు. అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్లు, ఆసరా పింఛన్లు, కొత్త రేషన్ కార్డులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో పార్టీ మండల కార్యదర్శి వెంకన్న, రమేశ్, భిక్షమయ్య, కృష్ణమూర్తి, శివ, కోటేశ్వరి పాల్గొన్నారు.



మాట్లాడుతున్న శ్రీనివాసరావు

ఎంపికలో పారదర్శకత పాటించాలి



మాట్లాడుతున్న సుధాకర్‌రెడ్డి

కురవి: ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపికలో పారదర్శకత పాటించాలని సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు నల్లు సుధాకర్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో పార్టీ కౌన్సిల్ సమావేశం జరిగింది. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇందిరమ్మ కమిటీల పేరుతో ఏకపక్షంగా ఎంపికలు చేయకుండా గ్రామసభలు నిర్వహించి లబ్ధిదారులను ఎంపిక చేయాలని డిమాండ్ చేశారు. డిసెంబర్ 25 నుంచి పార్టీ శతజయంతి ఉత్సవాలను, పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించాలని తెలిపారు. ఈ సమావేశంలో పార్టీ మండల కార్యదర్శి కరణం రాజన్న, నాయకులు తురక రమేశ్, దూదికట్ల సారయ్య, నిలుగొండ నాగేశ్వర్‌రావు, బొల్లం ఉప్పలయ్య పాల్గొన్నారు.

హాస్టల్‌కు నూతన భవనం నిర్మించాలి

కురవి: మండల కేంద్రంలో ఎస్సీ బాలికల హాస్టల్‌కు నూతన భవనాన్ని నిర్మించాలని ఎస్‌ఎఫ్‌ఐ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట విద్యార్థులు ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా సంఘం జిల్లా కో-కన్వీనర్ గంధసిరి జ్యోతిబసు మాట్లాడుతూ.. అద్దె భవనంలో ఎస్సీ బాలికల హాస్టల్ నిర్వహిస్తున్నారని తెలిపారు. ప్రజాప్రతినిధులు బాలికల సంక్షేమన్ని మరచి పోయారాన్నరు. నూతన భవన నిర్మాణానికి నిధులు వెచ్చించి సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అనంతరం తహసీల్దార్ సునీల్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో నాయకులు కొలిపాక వీరేందర్, వైష్ణవి, మానస, పావని, మౌణిక, చందు, సంధ్య, తదితరులు పాల్గొన్నారు.



తహసీల్దార్‌కు వినతిపత్రం ఇస్తున్న విద్యార్థినులు

ఎండు గంజాయి కాల్చివేత

మహబూబాబాద్ రూరల్: జిల్లాలోని గూడూరు, మహబూబాబాద్ ఎక్సైజ్ స్టేషన్ల పరిధిలో పట్టుబడిన 1,210.5 కిలోల ఎండు గంజాయిని దహనం చేశామని ఎక్సైజ్ సీఐ జి.చిరంజీవి మంగళవారం తెలిపారు. హనుమకొండ జిల్లా ఖాజీపేట మండలం అమ్మవారిపేట గ్రామ శివారులో గల కాకతీయ మెడిక్లిన్ సర్వీసెస్ కార్యాలయ ప్రాంగణంలో కాల్చివేశామన్నారు. మహబూబాబాద్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని 32 కేసులకు సంబంధించిన 1,149.8 కిలోలు, గూడూరు ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని 2కేసులకు సంబంధించిన 60.7 కిలోలు మొత్తం 1,210.5 కిలోల ఎండు గంజాయిని దహనం చేశామని తెలిపారు.గూడూరు ఎక్సైజ్ సీఐ భిక్షపతి, ఎస్సైలు రవికుమార్, రాజేశ్వరి, ఎక్సైజ్ సిబ్బంది పాల్గొన్నారు.

పురుగులమందు తాగి మహిళ ఆత్మహత్య

కేసముద్రం: పురుగుల మందుతాగి ఓ మహిళ ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన కేసముద్రంవిలేజ్ శివారు చైతన్యనగర్ కాలనీలో చోటు చేసుకుంది. ఎస్సై మురళీధర్‌రాజు తెలిపిన వివరాల ప్రకారం.. చైతన్యనగర్ కాలనీకి చెందిన కొమ్ము ముత్తమ్మ (63) అనే మహిళ కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతోంది. తీవ్ర మనస్తాపంతో సోమవారం రాత్రి ఇంట్లో పురుగుల మందు తాగింది. కుటుంబ సభ్యులు ఆమెను జిల్లా ఆస్పత్రికి తరలించగా, చికిత్స పొందుతూ అర్ధరాత్రి మృతి చెందింది. మృతురాలి కుమారుడు అనిల్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు మంగళవారం కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

సైన్స్‌పై అవగాహన పెంచుకోవాలి

దంతాలపల్లి: సైన్స్‌పై విద్యార్థులు అవగాహన పెంచుకోవాలని జనవిజ్ఞాన వేదిక మండల అధ్యక్షుడు సింగారపు యాకయ్య అన్నారు. మండల కేంద్రంలోని జిల్లా ప్రజా పరిషత్ సెకండరీ పాఠశాలలో మంగళవారం హెచ్‌ఎం వేణుమాధవరెడ్డితో కలిసి చెకుముకి పోస్టర్లను ఆవిష్కరించారు.

గూడూరు: మండల కేంద్రంలోని బాలుర ప్రభుత్వ హైస్కూల్‌లో మంగళవారం జన విజ్ఞాన వేదిక తెలంగాణ ఆధ్వర్యంలో నిర్వహించే చెకుముకి సైన్స్ సంబురాల పోస్టర్లను ఎంఈఓ రవికుమార్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు అనిల్‌కుమార్, శ్రీనివాస్, సునీత, శ్రీధర్, శరత్ బాబు పాల్గొన్నారు.

కేసముద్రం: ఇనుగుర్తి మండల కేంద్రంలోని జెడ్పీ హైస్కూల్‌లో చెకుముకి టాలెంట్ టెస్టు వాల్‌పోస్టర్‌లను మంగళవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో జేవీవీ మండల కార్యదర్శి పొన్నం కవిత, చిన్నాల కట్టయ్య పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

గూడూరు: నెక్కొండ వ్యవసాయ మార్కెట్ ఆధ్వర్యంలో భవాని కాటన్ జిన్నింగ్ మిల్‌లో ఏర్పాటు చేసిన సీసీఐ కొనుగోలు కేంద్రాన్ని మండల రైతులు సద్వినియోగం చేసుకోవాలని నెక్కొండ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ రావుల హరీశ్‌రెడ్డి, వైస్ చైర్మన్ ఎడ్ల నరేష్‌రెడ్డి కోరారు. మండల కేంద్రంలో మంగళవారం వారు మాట్లాడారు.

13న వాహనాల వేలం

మహబూబాబాద్ రూరల్: సారాయి, బెల్లం సరఫరా చేస్తూ వివిధ కేసులలో పట్టబడిన వాహనాలను ఈ నెల 13న బహిరంగ వేలం వేస్తున్నామని ఎక్సైజ్ సీఐ జి.చిరంజీవి మంగళవారం తెలిపారు. బుధవారం ఉదయం 11గంటలకు మహబూబాబాద్ ఎక్సైజ్ స్టేషన్ ఆవరణలో బహిరంగ వేలం పాట నిర్వహిస్తారన్నారు. వేలంపాటలో పాల్గొనదలచిన వారు వాహన ధరలో 50శాతం డిస్ట్రిక్ట్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఆఫీసర్, మహబూబాబాద్ పేరున డీడీ తీయాలని సూచించారు.

సంక్షిప్త సమాచారం

ఉద్యోగులంతా ఐక్యంగా ఉండాలి



మహబూబాబాద్: ఉద్యోగులంతా ఐక్యంగా ఉన్నప్పుడే సమస్యలు పరిష్కారం అవుతాయని తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్ల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఏలూరు శ్రీనివాసరావు అన్నారు. జిల్లా కేంద్రంలో టీజీఓ జిల్లా కమిటీ సమావేశంను మంగళవారం నిర్వహించారు. ఈసందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడారు. అనంతరం ఎన్నుకున్న జిల్లా కమిటీ సభ్యులకు నియామక పత్రాలను అందజేశారు.

సీతంపేటలో దొంగల హల్‌చల్

గార్ల: మండలంలోని సీతంపేట గ్రామంలో 3రోజుల నుంచి దొంగలు హల్‌చల్ చేస్తుండటంతో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. ఈమేరకు మంగళవారం గ్రామ యువకులు స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. రాత్రి సమయంలో పోలీసులు పెట్రోలింగ్ నిర్వహించాలని పోలీసులను కోరారు. రూ.8వేల నగదు, 3సెల్‌ఫోన్లను ఎత్తుకెళ్లినట్లు తెలిపారు. భాస్కర్, సైదులు, వినోద్, వీరన్న, తదితరులు ఉన్నారు.

నిబంధనల ప్రకారమే నూర్పిడి చేయాలి

కొత్తగూడ: ప్రభుత్వ నిబంధనల ప్రకారమే సన్న ధాన్యం నూర్పిడి చేసుకోవాలని ఏఈఓ రాజు రైతులకు సూచించారు. మండలంలోని కొత్తపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. ధాన్యం కోత సమయం నుంచి కాంటా వేసే వరకు రైతులు పాటించాల్సిన జాగ్రత్తలను వివరించారు.

విగ్రహ ప్రతిష్ఠ

గార్ల: గార్లలోని శివాలయం ప్రాంగణంలో జోడె నాగుల విగ్రహాన్ని వేద పండితులు ప్రవీణ్‌కుమార్‌శర్మ మంత్రోచ్ఛరణల నడుమ ఘనంగా ప్రతిష్ఠించారు. విగ్రహాన్ని దాత పగడాల నర్సింహరావు, రాజరాజేశ్వరి దంపతులు రూ.30వేల వ్యయంతో తయారు చేయించి నాగులచవితి రోజు శివాలయంలో ప్రతిష్ఠించారు.

ఎమ్మెల్సీగా శ్రీపాల్‌రెడ్డిని గెలిపించండి

గార్ల: పీఆర్‌టీయూ ఎమ్మెల్సీ అభ్యర్థి శ్రీపాల్‌రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు ఎస్.బద్రినారాయణ కోరారు. మంగళవారం గార్లలోని ప్రభుత్వ పాఠశాలల్లో శ్రీపాల్‌రెడ్డి గెలుపు కోరుతూ ఆయన విస్తృత ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా బాధ్యులు శ్రీధర్, సురేందర్‌రెడ్డి, మండల అధ్యక్షుడు రమేశ్, తదితరులు పాల్గొన్నారు.

బైక్‌నుంచి పడి తీవ్రగాయాలు

గార్ల: గార్లకు చెందిన బేతి సత్యనారాయణ సుతారి పనికి వెళ్లి మంగళవారం డోర్నకల్ నుంచి తిరిగి వస్తుండగా ప్రమాదవశాత్తు బైక్ పైనుంచి కిందపడిపోయాడు. తీవ్రగాయాలైన క్షతగాత్రుడిని హుటాహుటిన మహబూబాబాద్ ఏరియా ఆస్పత్రికి తరలించారు.

నమోదు బుక్‌ల అందజేత

మరిపెడ: ప్రజల ఆరోగ్యం మన ఆరోగ్యంగా భావించాలని ఆశవర్కర్లకు స్థానిక పీహెచ్‌సీ వైద్యాధికారి రవికుమార్ సూచించారు. పీహెచ్‌సీలో ఆశవర్కర్లకు కేసుల నమోదు బుక్‌లను అందించారు. కార్యక్రమంలో స్వామి, సిరి, సాయిశ్రీ, అఖిల, ఝాన్సీ, ఉపేంద్ర, సతీష్ పాల్గొన్నారు.

పాఠశాల తనిఖీ

నెల్లికుదురు: మండలంలోని బ్రాహ్మణకొత్తపల్లి ప్రాథమికోన్నత పాఠశాలను మంగళవారం ఎంఈఓ రాందాస్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఉపాధ్యాయుల పనితీరు, విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించారు.

టై, బెల్టుల పంపిణీ

చిన్నగూడూరు: మండలంలోని జయ్యారం ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులకు హెచ్‌ఎం ఎమ్.ఉషశ్రీ దాతలు అందించిన టై, బెల్టులు, ఐడీ కార్డులను మంగళవారం పంపిణీ చేశారు. అల్లు సత్య ప్రశాంత్ తన తండ్రి సత్యనారాయణ జ్ఞాపకార్థం టై, బెల్టులకు రూ.12వేలు, వడ్లమని వెంకటేష్ తన తండ్రి శేషగిరిరావు జ్ఞాపకార్థం ఐడీ కార్డులకు రూ.10వేలు అందజేశారు.

రేపు విద్యుత్ వినియోగదారుల సదస్సు

కురవి: ఈనెల 7వ తేదీన మండల కేంద్రంలోని రైతువేదికలో విద్యుత్ వినియోగదారుల సదస్సు నిర్వహించనున్నట్లు టీజీ ఎన్‌పీడీసీఎల్ వరంగల్ సీజీఆర్‌ఎఫ్-1(విద్యుత్ వినియోగదారుల ఫోరం) చైర్మన్ ఎన్‌వీ వేణుగోపాలచారి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.

వాల్‌పోస్టర్ల ఆవిష్కరణ

గూడూరు: బీజేపీ పాలనకు వ్యతిరేకంగా వామపక్ష కమ్యూనిస్టు పార్టీలన్నీ ఏకం కావాలని ఎంసీపీఐయూ జిల్లా సహాయ కార్యదర్శి సూకల ఉపేందర్ యాదవ్ పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో మంగళవారం ఈనెల 7న హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగే జాతీయ సెమినార్ వాల్ పోస్టర్లను ఆయన ఆవిష్కరించారు.

కార్యకర్తలకు అండగా ఉంటా..

తొర్రూరు రూరల్: బీఆర్‌ఎస్ కార్యకర్తలకు అన్ని విధాల అండగా ఉంటానని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు హామీనిచ్చారు. మండలంలోని పోలెపల్లి, నాంచారిమడూరు, ఫత్తేపురం గ్రామాల్లో, తొర్రూరు మున్సిపాలిటీలో మృతుల కుటుంబాలను మాజీ మంత్రి పరామర్శించారు.

పెన్షనర్ల సమస్యలు పరిష్కరించాలి

మహబూబాబాద్: పెండింగ్‌లో ఉన్న రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల పెన్షనర్ల ఐదు డీఏలను వెంటనే ప్రకటించాలని తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ జిల్లా నాయకుడు సుధాకర్, జార్జి డిమాండ్ చేశారు. టీఏపీఆర్‌పీఏ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం తహసీల్దార్ భగవాన్‌రెడ్డికి, డీటీఓ కార్యాలయంలో పలు సమస్యలతో కూడిన వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో క్రిష్టయ్య, వెంకటరత్నం, రాములు, వెంకన్న, యాదగిరి పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాలను సక్రమంగా నిర్వహించాలి

దంతాలపల్లి: కొనుగోలు కేంద్రాలను సక్రమంగా నిర్వహించాలని తహసీల్దార్ చంద్ర రాజేశ్వర్, ఏఓ వాహిని అన్నారు. మండల కేంద్రంలోని రైతు వేదికలో కొనుగోలు కేంద్రల నిర్వాహకులతో మంగళవారం సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో డీటీ శ్రీలత, అధికారులు దీక్షిత్, ఉదయ్‌కిరణ్, శిరీష, తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో నాగుల చవితి పూజలు



గూడూరు: పూజలో పాల్గొన్న భక్తులు



కురవి: పుట్టలో పాలు పోస్తున్న భక్తురాలు



తొర్రూరు: నాగేంద్రస్వామి ఆలయంలో పూజలు



దోర్నకల్‌లో నాగులచవితి వేడుకలు



గార్లలో..



నర్సింహులపేటలో..

కార్తీకమాసంలో వచ్చిన నాగుల చవితిని మంగళవారం భక్తులు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ఆయా గ్రామాల్లో పుట్టలలో పాలు పోసి తమ భక్తిని చాటుకున్నారు. పలు ఆలయాల్లో ఉసిరి చెట్ల కింద మహిళలు దీపాలను వెలిగించి, శివలింగానికి అభిషేకాలు చేశారు. ఆలయ అధికారులు ప్రత్యేకంగా టెంట్లు, మంచినీటిని ఏర్పాటు చేశారు. - సాక్షి నెట్‌వర్క్

ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి

మహబూబాబాద్: ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని టీపీయూఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి గుడిబోయిన గోపికృష్ణ డిమాండ్ చేశాడు. జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఉపాధ్యాయ ధర్మగ్రహ దీక్ష చేపట్టారు. ఈసందర్భంగా గోపికృష్ణ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు అధికారంలోకి రాగానే పెండింగ్‌లో ఉన్న డీఏ బకాయిలు, పెండింగ్ బిల్లులు క్లియర్ చేస్తామని హామీ ఇచ్చి నేటికి అమలు చేయలేదన్నారు. జీఓ 317 బాధితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశాడు. సమస్యలు పరిష్కరించకపోతే ఆందోళనలు తీవ్రతరం చేస్తామని హెచ్చరించాడు. అనంతరం కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో నాయకులు సంతోష్, మహేందర్, రాజు, రమేశ్, శివకుమార్, వెంకటేశ్వర్లు, హరిబాబు పాల్గొన్నారు.



దీక్షలో పాల్గొన్న సంఘం నాయకులు

నర్సింగ్‌హోంపై చర్య తీసుకోవాలని వినతి



డీఎంహెచ్‌ఓకు వినతిపత్రం ఇస్తున్న నాయకులు

నెహ్రూసెంటర్: వైద్యారోగ్యశాఖ నిబంధనలకు విరుద్ధంగా అధికంగా వైద్య చార్జీలు వసూలు చేస్తున్న జిల్లా కేంద్రంలోని శ్రీవెంకటేశ్వర నర్సింగ్ హోంను సీజ్ చేయాలని ఎల్‌హెచ్‌పీఎస్ జిల్లా అధ్యక్షుడు బోడ రమేష్‌నాయక్ అన్నారు. ఆస్పత్రిపై చర్య తీసుకోవాలని కోరుతూ.. డీఎంహెచ్‌ఓ, డ్రగ్ ఇన్‌స్పెక్టర్‌కు మంగళవారం వినతిపత్రం అందజేశారు. ఆస్పత్రికి వచ్చిన రోగులకు అవసరం లేని టెస్టులు, మందులు రాస్తూ జీఎస్టీ బిల్లులు ఇవ్వమని అడిగితే రోగులపైకి దౌర్జన్యానికి దిగుతున్నారని ఆరోపించారు. రోగులకు సరైన సౌకర్యాలు కల్పించకుండా సర్వీస్ చార్జీల పేరుతో డబ్బులను దండుకుంటున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో నరేష్‌నాయక్, హతిరాంనాయక్, తదితరులు పాల్గొన్నారు.